చర్యలు తీసుకోవాలి

తిర్యాణి, ఫిబ్రవరి 21 : మండలంలో స్థానికంగా ఉండకుండా నిత్యం ఇతర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తూ విధులను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులపై చర్యలు చేపట్టడంలో ఉన్నతాధికారులు విఫలమవుతున్నారని ఆదివాసీ ఉద్యమ నాయకులు పెందోర్ ధర్ము, కోట్నాక గణపతి రావు ఆరోపించారు. మండలకేంద్రంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. మండలంలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులో 80 శాతం మంది మంచిర్యాల, కాగజ్‌నగర్, ఐబీ, తాండూర్, బెల్లంపల్లి, ఆసిఫాబాద్ తదితర పట్టణాల్లో ఉంటూ రాకపోకలు సాగిస్తూ విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. ఉదయం 11 గంటలకు రావడం తిరిగి మధ్యాహ్నం 3 గంటల లోపే వెళ్లిపోతున్నారని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పని చేసే ఉద్యోగులపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో తంతు కొనసాగుతుందని ఆరోపించారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున ఉపాధ్యాయులు సక్రమంగా విధులు నిర్వర్తించేలా చూడాలన్నారు. స్థానికంగా ఉండని వారిని చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆయా ఆదివాసీ సంఘాల నాయకులు రాయిసిడాం వినోద్ కుమార్,ఆత్రం దౌలత్‌రావు పాల్గొన్నారు.

కేసులు పెట్టిన వారిని పార్టీలో చేర్చుకోవద్దు

బెజ్జూర్, ఫిబ్రవరి 21 : గతంలో తమపైనే కేసులు పెట్టి అవమాన పరిచిన వారిని పార్టీలోకి తీసుకోవద్దని అధిష్టానాన్ని బ్లాక్ కాంగ్రెస్ తాలూకా అధ్యక్షుడు రాచకొండ శ్రీవర్ధన్ అన్నారు. బుధవారం ఆయన తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఢిల్లీలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను ఇతర పార్టీల నాయకులు కలిసి కాంగ్రెస్‌లో చేరడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తమను గతంలో హేళన చేసిన అలాంటి వారిని నియోజకవర్గ నాయకుల అనుమతి లేకుండా పార్టీలోకి తీసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు ఆత్రం రాజారాం, యూత్ అధ్యక్షుడు ఎండీ హకీం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుర్గం దాసు, నాయకులు విష్ణుమూర్తి, బాబురావు, శైలేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో నాణ్యత పాటించాలి

కెరమెరి, ఫిబ్రవరి 21: ఉపాధి హామీ పనుల్లో నాణ్యత పాటించాలని ఎంపీడీవో కృష్ణారావు అన్నారు. బుధవారం గోయగాం గ్రామంలో చేపడుతున్న ఉపాధి పనులు, నర్సరీలు, పల్లెప్రకృతి వనం, క్రీడ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈజీఎస్ ద్వారా నిర్మించే కుంటలు, ఇతర పనులు కొలతల ప్రకారం చేపట్టేలా చూడాలని సిబ్బందికి సూచించారు. పల్లె ప్రకృతి వనాల్లో చెట్లు ఎండిపోకుండా చూడాలని, నర్సరీలో మొక్కల సంరక్షణకు షెడ్డు ఏర్పాటు చేయాలని సూచించారు. చేసిన ప్రతి పనిలో వివరాలు బోర్డు పెట్టాలని ఆదేశించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి ఎఫ్ఏలు, తదితరులు ఉన్నారు.

పోలింగ్ బూత్ పరిశీలన

కౌటాల, ఫిబ్రవరి 21: మండలంలోని ముత్తంపేటలోని మూడు, శిర్నా గ్రామంలో పోలింగ్ బూత్‌ను బుధవారం తహసీల్దార్ పుష్పలత పరిశీలించారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా పోలింగ్ బూత్‌లను పరిశీలించి బీఎల్వోలకు పలు సూచనలు చేశారు. ఓటరు జాబితాలో ఏమైనా మార్పులు, ఓటర్లు మరణిస్తే వెంటనే తెలియజేయాలన్నారు. ఎన్నికలకు పోలింగ్ బూత్‌లను సిద్ధం చేయాలని సూచించారు. ఆమె వెంట ఎంఆర్ఐ దిలీప్, ఆయా గ్రామాల బీఎల్వోలున్నారు.

డైరీ ఆవిష్కరణ

ఆసిఫాబాద్,ఫిబ్రవరి 21: టీయూడబ్ల్యూజే 2024 మీడియా డైరీని బుధవారం కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సురేశ్ కుమార్ వేర్వేరుగా ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ జర్నలిస్టులు సామాజిక స్పృహతో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. డీపీఆర్వో సంపత్ కుమార్, జిల్లా ట్రెజరీ అధికారి జాడే రాజేశ్‌కు మీడియా డైరీని నాయకులు అందజేశారు. టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సంపత్ కుమార్, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ మెంబర్ ప్రకాశ్ గౌడ్, జిల్లా కోశాధికారి ఆడప సతీశ్, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్షుడు బిక్కాజి , జిల్లా జాయింట్ సెక్రటరీలు వినయ్ కుమార్, అబ్దుల్ హన్నాన్ , దేవునూరి రమేష్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నితీష్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు వారణాసి శ్రీనివాస్ , జాడే రాందాస్, సోల్జార్, జర్నలిస్టులు తారు, రాధాక్రిష్ణ చారి, మిలిన్ కుమార్ పాల్గొన్నారు.

వన దేవతలకు మొక్కులు

బెజ్జూర్ : తెల్లరాపు గుట్ట వద్ద వన దేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

బెజ్జూర్, ఫిబ్రవరి 21: మండలంలోని బెజ్జూర్ రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతం తెల్లరాపు గుట్ట, సోమిని సమీపంలో ప్రాణహిత నది ఒడ్డున బుధవారం సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులు పోటెత్తారు. ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు, ద్విచక్రవాహనాలతో పాటు ఆటోల్లో భక్తులు తరలి వెళ్లారు. జాతరలో వెలిసిన దుకాణాల వద్ద సామగ్రి కొనుగోలు చేశారు. మొక్కులు తీర్చుకొని, సహపంక్తి భోజనాలు చేశారు. జాతరకు వచ్చిన భక్తులకు కమిటీ తరపున తాగునీరు, ఇతర వసతులు కల్పించారు. జాతరలో భక్తులకు అటవీ అధికారులు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వంటల అనంతరం మంటలు ఆర్పివేయాలని సూచించారు. వన్య ప్రాణులకు ఎలాంటి ఇబ్బంది తలపెట్టవద్దని కోరారు. జాతరకు వచ్చిన భక్తులు పరిసరాల్లోనే ఉండాలని, అటవీ ప్రాంతంలోకి వెళ్లకూడదని సూచించారు. కార్యక్రమంలో బీట్ అధికారులు శ్రీధర్, సంఘదీప్, సిబ్బంది ఎల్లం జోగు, అనిమల్ ట్రాకర్స్ సిబ్బంది మహేశ్, బక్కయ్య, అశోక్, రాకేశ్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

తిర్యాణి, ఫిబ్రవరి 21 : కన్నేపల్లి పంచాయతీ పరిధిలో కొలువైన శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర ప్రారంభమయ్యాయి. సమీప అటవీ ప్రాంతం నుంచి సారలమ్మను కోయ పూజారులు గద్దెపై ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో జాతర నిర్వహణ కమిటీ గౌరవాధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, అధ్యక్షుడు వెడ్మ భగవంతరావు, ఉపాధ్యక్షుడు మార్నేని తిరుపతి, ప్రధాన కార్యదర్శి గుందం రారాజు, పూజారులు బొమ్మగోని సత్తయ్యగౌడ్, కరగంటి బాపు, భక్తులు పాల్గొన్నారు.

రెబ్బెన, ఫిబ్రవరి 21 : గంగాపూర్ శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయం పక్కన, లక్ష్మీపూర్ గ్రామ శివారులో వెలసిన సమ్మక్క-సారలమ్మ జాతరలో భాగంగా సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవిందరాజును డప్పు వాయిద్యాల నడుమ ఆదివాసీ ఆచారాలతో పూజలు నిర్వహిస్తూ కంకవనం రూపంలో అమ్మవారిని పూజారులు గొల్లపెల్లి సత్తమ్మ, దేవర వినోద్ గద్దెపైకి తీసుకువచ్చారు. భక్తులు పూజలు చేసి వన దేవతలకు ఓడి బియ్యం, మేకలు, కోళ్లు కోసి, నిలువెత్తు బంగారం(బెల్లం) తల నీలాలు సమర్పించుకున్నారు. గురువారం సాయంత్రం సమ్మక్క గద్దెపైకి వస్తుందని పూజారులు తెలిపారు.

మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే..

పల్లవి ఫ్యాక్టరీ వెనుక కొలువైన సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద ఎమ్మెల్యే కోవ లక్ష్మి, బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్ మొక్కులు చెల్లించుకున్నారు. వారి వెంట ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

కాగజ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 21 : మండలంలోని పెద్దవాగు సమీపంలో సమ్మక్క-సారలమ్మ జాతర బుధవారం ప్రారంభమైంది. సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు సాయంత్రం గద్దెలపైకి రావడంతో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. జాతర నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

రెబ్బెన : లక్ష్మీపూర్‌లో మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

మొక్కులు చెల్లించుకుంటున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి, జీఎం

కాగజ్‌నగర్ టౌన్ : పెద్దవాగు సమీపంలో..

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

వాంకిడి, ఫిబ్రవరి 21: పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తి వారీ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఆ యన సందర్శించారు. పాఠశాలలో ప్రహారీ నిర్మాణం, అదనపు తరగతి గదులు, విద్యార్థుల డైనింగ్ హాల్, కిచెన్ షెడ్లను బుధవారం తనిఖీ చేశారు. అనంతరం పదో తరగతి విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. పదోతరగతి సిలబస్ పూర్తి చేసి, వార్షిక పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని ఉపాధ్యాయ సిబ్బందిని ఆదేశించారు. విషయ పరిజ్ఞానంలో వెనుకబడి ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని హెచ్ఎంకు సూచించారు. గోయాగాం గ్రామాన్ని సందర్శించి గ్రామంలో చేపట్టిన ఎంపీటీ పనులను పర్యవేక్షించారు. గ్రామంలో తాగునీటి ఎద్దడి లే కుండా చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి, అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో వీవీ.వరలక్ష్మి, ఎంపీవో ఖాజా అజీజొద్దీన్, జీఎస్ ఏపీ శ్రావణ్ కుమార్, ఈజీఎస్ ఈసీ. మొహిసిన్, ఏఈలు స్టీవెన్, కిరణ్‌కుమార్, జడ్పీ పాఠశాల హెచ్ఎం నటరాజ్, ఎస్సీ హాస్టల్ వార్డెన్ తిరుపతి, వాంకిడి పంచాయతీ కార్యదర్శి శివకుమార్, టీఏ,ఎఫ్ఏ ఉన్నారు.

వంద రోజుల పని కల్పించాలి..

ఉపాధి హామీ కూలీలకు 100 రోజుల పని కల్పించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. మండలంలోని గోయాగాంలో ఉపాధి హామీ కూలీలతో చేపట్టిన చిన్న నీటి కుంట పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగ అభివృద్ధిలో భాగంగా రైతులకు ప్రయోజకరమైన పనులను మాత్రమే చేపట్టాలని సూచించారు. వేసవికాలం దృష్ట్యా కూలీలకు అన్ని వసతులు పనిస్థలాల్లో కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో పర్యటించి తాగునీటి సరఫరా ప్రక్రియపై తనిఖీ చేపట్టారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

పాఠశాలలో రికార్డులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, ఫిబ్రవరి 21 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన నిర్వహించే జాబ్ మేళాను జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సురేశ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్‌మేళాలో సుమారు 50 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొంటాయని పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్, పీజీ, బీటెక్, ఎంటెక్ ఫార్మసీ పూర్తి చేసిన వారు తమ బయోడేటా వివరాల జిరాక్స్ కాపీలతో ఉదయం 10 గంటలకు హాజరుకావాలని పేర్కొన్నారు.

నేడు సెపక్‌తక్ర జిల్లా జట్ల ఎంపిక పోటీలు

రెబ్బెన, ఫిబ్రవరి 21: గోలేటిటౌన్‌షిప్‌లో గల సింగరేణి ఉన్నత పాఠశాల క్రీడ మైదానంలో గురువారం జిల్లా సెపక్ తక్ర ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాలబాలికల అండర్-14, 18 విభాగంలో జిల్లా జట్ల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన క్రీడ జట్లు ఈ నెల 24,25వ తేదీల్లో నల్గొండలో జరిగే క్రీడల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు జిల్లా సెపక్ తక్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ భాస్కర్ 9948629413, జిల్లా సెపక్ తక్ర కోచ్ కుమ్మరి మల్లేశ్ 9032126050 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఆంజనేయ విగ్రహ ప్రతిష్ఠాపన

వాంకిడి, ఫిబ్రవరి 21: మండల కేంద్రంలోని ఇంద్రానగర్ కాలనీ శివ పంచాయతన సహిత శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన, ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం వైభవంగా జరిగింది. వేద పండితులు పెండ్యాల గౌతం శర్మ, గట్టు సీతారాం శర్మ, ఇందారపు శంకర్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాపన చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ ముండే విమలాబాయి, ఆసిఫాబాద్ జడ్పీటీసీ సభ్యుడు అరిగెల నాగేశ్వరరావు, వాంకిడి సీఐ శ్రీనివాస్, వాంకిడి ఎస్ఐ డీ సాగర్, పుర ప్రముఖులు గాదె అనిల్, గాదె అవినాష్, గాదె ప్రవీణ్, గాదె శివకుమార్, నిర్వాహకులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ దీపాలు ఏర్పాటు

విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్న యూత్ సభ్యులు

చింతలమానేపల్లి, ఫిబ్రవరి 21 : డబ్బా గ్రామ పంచాయతీ పరిధిలోని ధరంపల్లి, బారెగూడ అంధకారంలో ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని శ్రీ శివరామ సాయి యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం గ్రామాల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాలీ సంఘం మండలాధ్యక్షుడు నికోడె బాపురావ్, యూత్ సభ్యులు ప్రకాశ్, గుర్లె విలాస్, విజయ్, గ్రామస్తులు జలపతి, పోశన్న, శ్రీను, మధుకర్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.

NT-313897-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

వీడ్కోలు సమావేశాలు..

రెబ్బెన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

కౌటాల: కౌటాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

రెబ్బెన, ఫిబ్రవరి 21: విద్యార్థులు ఇంటర్ స్థాయిలో ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి నైతం శంకర్ పేర్కొన్నారు. మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం క్రీడా దినోత్సవం, ఫేర్‌వెల్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధ్యమేనని తెలిపారు. క్రీడా దినోత్సవం సందర్భంగా వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సతీశ్, స్పోర్ట్స్ ఇన్‌చార్జిలు గంగాధర్, శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లింగాపూర్, ఫిబ్రవరి 21 : లింగాపూర్ కేజీబీవీలో పదోతరగతి విద్యార్థుల చేసిన వీడ్కోలు సమావేశానికి విద్యాశాఖ సెక్టోల్ అధికారి రాథోడ్ సుభాష్‌తో కలిసి డీఈవో అశోక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవితాన్ని నిలబెట్టేది చదువేనని, నిరంతరం శ్రమించి లక్ష్యాన్ని సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ సరస్వతి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామారావు, సీఆర్పీ సంజీవ్, సీఆర్టీలు శైలజ, గోదావరి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

కౌటాల, ఫిబ్రవరి 21 : కౌటాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో సీఐ సాదిక్ పాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మధూకర్, కళాశాల ప్రిన్సిపాల్ బాలకిషన్ రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 21 : రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించాలనుకునే మైనార్టీ విద్యార్థులు విదేశీ విద్య పథకానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి ఆర్ రమాదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకం కింద డిగ్రీ (ఇంజినీరింగ్)లో 60 శాతం మార్కులు ఉండి, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసేందుకు, పీజీలో 60 శాతం మార్కులు కలిగి ఉండి పీహెచ్‌డీ చేయాలనుకునే వారు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందే అభ్యర్థులు ఫాల్ సీజన్ ఆగస్టు 2023 నుంచి డిసెంబర్ 2023 వరకు ఎంపిక చేయబడిన విదేశీ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్ పొంది ఉండాలని తెలిపారు. అభ్యర్థులు www.telanganaepass.cgg.gov.im వెబ్ సైట్ ద్వారా మార్చి 20వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సంబంధిత దరఖాస్తు ప్రతులను ఏప్రిల్ 15వ తేదీలోగా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో అందించాలని తెలిపారు.

బదిలీ ఉపాధ్యాయుడికి సన్మానం

రెబ్బెన, ఫిబ్రవరి 21: రెబ్బెన మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ ఉపాధ్యాయుడు అనీస్ అహ్మద్ ఇటీవల బదిలీ కాగా, బుధవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. వారికి శాలువా కప్పి, జ్ఞాపిక అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విజయ రాణి, ఉపాధ్యాయులు ప్రభాకర్, గోపాల్, శ్రీదేవి, చరణ్‌దాస్, తుకారం, పార్వతి, జమునాదాస్, రాజు, శ్రీధర్, అస్లాం, శంకర్ లింగం, తదితరులున్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లు

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 21 : అనుమతులు లేకుండా జిల్లా కేంద్రంలోని పెద్ద వాగు నుంచి ఇసుక తరలిస్తున్న 5 ట్రాక్టర్లను జిల్లా మైనింగ్ అధికారులు, సిబ్బంది పట్టుకున్నారు. పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించగా, ఇసుక నింపుతున్న 5 ట్రాక్టర్లను పట్టుకొని, ఒక్కో ట్రాక్టర్‌కు రూ.5 వేల చొప్పున జరిమానా విధించినట్లు జిల్లా మైనింగ్ అధికారి నాగరాజు తెలిపారు.

నాణ్యమైన విద్యనందించాలి

మాట్లాడుతున్న ముత్తంపేట హెచ్ఎం హన్మంతు

కౌటాల, ఫిబ్రవరి 21: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని ముత్తంపేట కాంప్లెక్స్ హెచ్ఎం గావుడే హన్మంతు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కౌటాల, ముత్తంపేట, గుండాయిపేట కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు వృత్తి నైపుణ్యం, విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని, చదువులో వెనుకంజలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌటాల, గుండాయిపేట కాంప్లెక్స్‌ల హెచ్ఎంలు బీ నారాయణ సింగ్, గేడం నానాజీ, సీఆర్పీలు ప్రకాశ్, లాలాజీ, దేవన్న, రవి కుమార్, ఉపాధ్యాయులున్నారు.

అన్‌లైన్‌లో సీఎంపీఎఫ్ సేవలు

మాట్లాడుతున్న సీఎంపీఎఫ్ కమిషనర్ హరి పచూరి

రెబ్బెన, ఫిబ్రవరి 21: సీఎంఫీఎఫ్ సేవలు ఇక నుంచి అన్‌లైన్ లో అందుబాటులో ఉంటాయని సీఎంపీఎఫ్ కమిషనర్ హరి పచూరి తెలిపారు. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయంలో ఉన్న కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం ఎస్సీసీఎల్, సీఎంపీఎఫ్, ఎస్సీడబ్ల్యూ, ట్రైఫార్టైట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ అతి త్వరలో సీఎంపీఎఫ్ అన్ని లావాదేవీలు సీకేర్స్(C-CARES) పోర్టల్ ద్వారా మాత్రమే నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మధ్యవర్తులు లేకుండా సీఎంఫీఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చునని తెలిపారు. సీఎంఫీఎఫ్‌కు అర్హులు, పెన్షన్, రివైస్డ్ పెన్షన్ పట్ల అవగాహన కల్పించడంతో పాటు ఉద్యోగుల సందేహాలకు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్, ఏఐటీయూసీ(ఎస్సీడబ్ల్యూ) గోలేటి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు బయ్య మొగిలి, డీజీఎం(ఎఫ్అండ్ఏ) రామారావు, డీజీఎం(సివిల్) సతీశ్‌బాబు, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, డీవైపీఎం వేణు, సీనియర్ పీవో ప్రశాంత్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

సీఎంపీఎఫ్ కమిషనర్‌కు వినతి..

బెల్లంపల్లి ఏరియా పర్యటనకు వచ్చిన సీఎంపీఎఫ్ కమిషనర్ హరి పచూరికి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చినట్లు కాంట్రాక్టు కార్మిక సంఘం ఏఐటీయూసీ గోలేటి బ్రాంచి గౌరవాధ్యక్షుడు బయ్య మొగిలి తెలిపారు. కాంట్రాక్టు కార్మికుల సీఎంఫీఎఫ్ వివరాలు తెలియజేయాలని, ప్రతి సంవత్సరం సీఎంఫీఎఫ్ చిట్టీలు అందించాలని, కాంట్రాక్టు కార్మికులకు అత్యవసర స్థితిలో సీఎంఫీఎఫ్ లోన్ తీసుకునే విధంగా అవకాశం కల్పించాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి శేషు, ఖైర్‌గూడ ఓసీపీ ఫిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్, కాంట్రాక్టు కార్మిక సంఘం బ్రాంచి అధ్యక్షుడు రాయిళ్ల నర్సయ్య, కార్యదర్శి చల్లూరి అశోక్, సహాయ కార్యదర్శి కొయ్యడ సాగర్‌గౌడ్ పాల్గొన్నారు.

మంచి ఫలితాల కోసం కృషి చేయాలి

మాట్లాడుతున్న కాంప్లెక్స్ హెచ్ఎం సునీత

బెజ్జూర్, ఫిబ్రవరి 21 : పిల్లల్లో చదవడం, రాయడం మంచి అభ్యసన ఫలితాల కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని కాంప్లెక్స్ హెచ్ఎం సునీత అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ పరిధిలోని బుధవారం ఉపాధ్యాయులతో ఆమె సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులు చదవడం, రాయడం ఉత్తమంగా ఉండేలా ఉపాధ్యాయులు భాధ్యత వహించాలన్నారు. ఈ నేపథ్యంలో అభ్యాసన చాలా ప్రాముఖ్యతను సంతరించుకుంటుందన్నారు. అదే విధంగా పాఠశాలల్లో సరఫరా చేసిన రూమ్ టూ రీడ్ కథల పుస్తకాలను రొటేషన్ చేసి కొత్త పుస్తకాలను చదివించడం మంచిదని సూచించారు. ఈ కార్యక్రమం